వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 27 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-






## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ ప్రజలకు మరియు యావత్ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి, తరిగొప్పుల అమరేందర్ హైకోర్టు న్యాయవాది**

హైదరాబాద్: - ప్రజా స్వేచ్ఛ

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజలకు, దేశ ప్రజలందరికీ పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి, తరిగొప్పుల అమరేందర్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే దేశ ప్రగతిలో భాగస్వాములవ్వాలని, తెలంగాణను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ పండుగ మన దేశభక్తిని, ఐక్యతను గుర్తు చేస్తుందని వారు తెలిపారు.



తరిగొప్పుల అమరేందర్
హైకోర్టు న్యాయవాది

**తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి, తరిగొప్పుల అమరేందర్:**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి:

స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ఎందరో వీరులను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలని తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి, తరిగొప్పుల అమరేందర్ తెలిపారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లి, దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆకాంక్షించారు.

**దేశ ప్రగతిలో భాగస్వామ్యం అవ్వాలి:**

దేశం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని వారు కోరారు. స్వచ్ఛ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి:**

**తెలంగాణను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతాం:**

తెలంగాణను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులు, కార్మికులు, యువత, మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు.


**ఐక్యతను పెంపొందించుకోవాలి:**


ఈ స్వాతంత్ర్య దినోత్సవం మనందరిలో దేశభక్తిని, ఐక్యతను పెంపొందించేందుకు ఒక మంచి అవకాశం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. భేదాభిప్రాయాలను పక్కనబెట్టి, అందరం కలిసికట్టుగా దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు కూడా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జాతీయ జెండాలను ఎగురవేసి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి





విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 27 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

- రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం
- యువతకు పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జీఎస్టీ సవరణలు అమలు
- భారత రైతులను దెబ్బతీసే ఏ చర్యలకైనా అడ్డుగోడగా ఉంటా

## ఆపరేషన్ సిందూర్‌తో
# పాక్‌ను దెబ్బతీసాం

దేశ రక్షణకు సుదర్శన చక్ర కవచం

**ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి.. ప్రసంగించిన ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ, :
రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జీఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. -మిగతా 3 లో







## ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

**వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే**

న్యూఢిల్లీ,
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా -మిగతా 3 లో



## సంక్షేమానికి కేరాఫ్
# కాంగ్రెస్ పాలన

**ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత**

- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతకం ఎగురేసిన సిఎం రేవంత్

**3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం**

హైదరాబాద్, :
సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే -మిగతా 3 లో





## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కేటీఆర్

హైదరాబాద్, :
శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, -మిగతా 3 లో



## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

- మరో వందమందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

శ్రీనగర్,:
జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు-సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల -మిగతా 3 లో

## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

- రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

హైదరాబాద్,:
తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో -మిగతా 3 లో



## రాహుల్‌కు కనీస అవగాహన లేదు



- ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

హైదరాబాద్,
ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. -మిగతా 3 లో

## అర్హులైన ప్రతి ఒక్కరికీ
# రేషన్ కార్డుల పంపిణీ

- హామీల అమలుతో పాటు సంక్షేమం
- ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలసాయం
- సిద్ధిపేటలో జెండా ఆవిష్కరణ సభలో పొన్నం



సిద్దిపేట :
ఇచ్చిన హామిలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. -మిగతా 3 లో

# ఒకేచోట జాతీయ జంతువు పులి, జాతీయ పక్షి నెమలి..

## అరుదైన వీడియో వైరల్



**న్యూఢిల్లీ** - ప్రజా స్వేచ్ఛ

జాతీయ జంతువు పులి, జాతీయ పక్షి నెమలి ఒకేచోట చాలా ఠీవీగా, దగ్గరగా నడిచాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అరుదైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. శుక్రవారం దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో ఐఎఫ్ఎస్ అధికారి, అటవీ శాఖ ముఖ్య సంరక్షకుడు డాక్టర్ పీఎం ధకతే ఎక్స్‌లో ఒక వీడియో క్లిప్ పోస్ట్ చేశారు. ప్రకృతి శాస్త్రవేత్త రాకేష్ భట్ రికార్డ్ చేసిన వీడియోను ఆయన షేర్ చేశారు. 'ఒక అద్భుతమైన వీడియో. మన జాతీయ జంతువు పులి, జాతీయ పక్షి నెమలి ఒకే ఫ్రేమ్‌లో కలిసి ఉన్నాయి. చాలా ఠీవీగా నడిచి వెళ్తున్నాయి. ఉత్సాహభరితమైన భారత స్ఫూర్తికి పరిపూర్ణ చిహ్నం. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. జై హింద్' అని పేర్కొన్నారు.కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో నెటిజన్లు భిన్నంగా స్పందించారు. పులి, నెమలి కలిసి కనిపించడం చాలా అరుదని కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భారతదేశంలో వైవిధ్యం ఉన్నప్పటికీ జాతీయ సమగ్రత, వాస్తవిక జాతీయతకు ఇది నిదర్శనమని కొందరు కొనయాడారు

# నాగాలాండ్ గవర్నర్ కన్నుమూత..



**హైదరాబాద్** - ప్రజా స్వేచ్ఛ

నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ అయ్యర్ కన్నుమూశారు. ఈనెల 8న చెన్నైలోని టి.నగర్లో ఆయన ఇంట్లో జారిపడగా.. తలకు తీవ్ర గాయం అయ్యింది. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను అపోలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించి గణేషన్ శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు.
16 ఫిబ్రవరి 1945న జన్మించిన గణేశన్ తన సుదీర్ఘ రాజకీయ కెరీర్‌లో భారతీయ జనతా పార్టీలో పలు కీలక పదవులు నిర్వహించారు. మధ్యప్రదేశ్ నుచి నజ్మా హెప్తుల్లా స్థానంలో రాజ్యసభలో తొలిసారి అడుగుపెట్టారు. తమిళనాడు BJP అధ్యక్షుడిగా సేవలందించారు. ఫిబ్రవరి 2023లో నాగాలాండ్ గవర్నర్‌గా నియమితులైన గణేశన్.. అంతక ముందు మణిపూర్ గవర్నర్‌గా సేవలందించారు. అలాగే కొద్దికాలం వెస్ట్ బెంగాల్‌కు గవర్నర్ గా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారు.

# పశ్చిమ బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

## 10 మంది దుర్మరణం




**కోల్‌కతా** - ప్రజా స్వేచ్ఛ

పశ్చిమ బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బర్ధవాన్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం 7.30 గంటలకు ఆగి ఉన్న లారీని భక్తులతో వెళ్తున్న బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 35 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆయా ఆస్పత్రులకు తరలించారు. మృతులను బీహార్‌లోని చంపారన్ జిల్లాలోని మోతీహారీకి చెందిన వారని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు.ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 45 మంది యాత్రికులు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన వారు తమ యాత్రను ప్రారంభించారు. మొదట జార?ండ్‌లోని దేవ్‌గఢ్‌ను సందర్శించారు. అనంతరం దక్షిణ 24 పరగణాల జిల్లాలోని గంగాసాగర్‌ను సందర్శించారు. అక్కడ్నుంచి ఇంటికి తిరిగి వెళ్తుండగా తిరిగిరాని లోకాలకు వెళ్లారు. బస్సు డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడమే ప్రమాదానికి కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బిజెపి పాలనలో భారత్ స్వతంత్రంగా లేదు



**కోల్‌కతా :** - ప్రజా స్వేచ్ఛ

దాదాపు ఎనిమిది దశాబ్దాల క్రితం బ్రిటీష్ పాలన నుండి స్వేచ్ఛ పొందిన తరువాత కూడా.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ హయాంలో.. భారతదేశం స్వతంత్రంగా లేదు అని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఫైర్ అయ్యారు. 'భారత్ స్వాతంత్ర్యం సాధించుకుని 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. కానీ ప్రస్తుత ఫాసిస్టు బిజెపి పాలనలో ప్రజలు నిజంగా స్వతంత్రంగా, స్వేచ్ఛగా లేరు' అని మమతా బెనర్జీ గురువారం ఎక్స్‌లో పోస్టు చేశారు. అయితే తాము నిజమైన స్వాతంత్ర్యం సాధించాలనే కలతో మత సామరస్యం, జాతీయ సమైక్యత కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని ఆమె ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, బెంగాలీ మాట్లాడేవారిని బిజెపిపాలిత రాష్ట్రాల్లో వేధిస్తున్నారని, ఎన్నికల సంఘాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం బిజెపి ఉపయోగించుకుంటోందని ఆమె విమర్శించారు. బిజెపి విభజన ఎజెండాను ముందుకు తెస్తుందని, ప్రాథమిక హక్కులైన ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛను, ఉద్యమించే హక్కును హరించేందుకు బిజెపి చేసే ఏ ప్రయత్నమైనా.. తను చివరి శ్వాస వరకూ పోరాడతానని ఆమె అన్నారు.

# అమెరికా నిధుల కోతతో తిండి లేక అల్లాడుతున్న నైజీరియన్లు



**నైజీరియా :-** ప్రజా స్వేచ్ఛ

అమెరికా నిధుల కోతతో నైజీనిరియన్లు తిండిలేక అలమటిస్తున్నారు. ఆహారాన్ని అందించే సంస్థలకు అమెరికా నిధుల్ని నిలిపివేసింది. గత కొన్ని సంవత్సరాలుగా సహాయ సంస్థలకి అమెరికా నిధుల్ని తగ్గించేస్తూ వస్తోంది. అయితే ఈ ఏడాది నిధుల్ని నిలిపివేసింది. ఆహారాన్ని సరఫరా చేసే సంస్థల ద్వారా సుమారు 2.3 మిలియన్ల నైజీరియన్ల ఆకలి తీరుతుంది. అయితే అమెరికా ఈ సంస్థలకి నిధులను కోత విధించడంతో.. ప్రధానంగా ఉత్తర నైజీరియాలోని లక్షలాది మంది ఆకలికి అల్లాడుతున్నారు. ఐక్యరాజ్యసమితి యొక్క వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ (డబ్ల్యుఎఫ్‌పి) సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఆహారాన్ని అందిస్తుంది. అలాంటి సంస్థకు కూడా నిధులు అందివ్వకపోవడంతో.. దాదాపు మూడు లక్షల చిన్నారులకు పోషకాహారాన్ని అందించలేకపోయినట్లు ఆ సంస్థకు చెందిన ఇమ్మాన్యుయెల్ బిగెనిమనా మీడియాకు వెల్లడించారు. ఈ ఆహార కొరతతో ముఖ్యంగా మహిళలు, చిన్నారులు బలి అవుతున్నారు.

# రెండింతలు వేగంగా కరుగుతున్న హిమానీనదాలు..

## మానవాళికి ముప్పు తప్పదా..!



**న్యూఢిల్లీ** - ప్రజా స్వేచ్ఛ

వాతావరణ మార్పులతో ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మానవాళికి త్వరలోనే మరో ముప్పు ఎదురవ్వనుంది. ఏడాదికేడాది పెరిగిపోతున్న భూతాపం కారణంగా హిమాలయ ప్రాంతంలోని మంచు వేగంగా కరుగుతోంది. ఫలితంగా భారీగా వరదలు సంభవించే అవకాశముందని అడ్వాన్సింగ్ ఎర్త్ స్పేస్ సైన్స్ అధ్యయనం హెచ్చరిస్తోంది. గత పదేళ్లుగా అక్కడి గ్లేషియర్స్ పరిమాణం తగ్గుతూ వస్తోందని ఇది భవిష్యత్‌లో తీవ్ర విపత్తులకు దారి తీయనుందని ఏజీయూ స్టడీ పేర్కొంది. ఫలితంగా అక్కడి సింధు, యాంగ్జే, అము డార్యా, సిర్ దర్యా వంటి నదుల్లో పది శాతం నీటి పరిమాణం పెరిగిందని వెల్లడించింది.హిమానీ నదుల్లో నీటి శాతం పెరగడం వల్ల స్వల్ప కాలికంగా జలవిద్యుఛక్తి, వ్యవసాయానికి లాభదాయకంగా ఉంటుంది. కానీ, దీర్ఘ కాలికంగా గ్లేసియర్స్ అనేవి కనుమరుగు అవుతాయి. నదీ వ్యవస్థకు రక్షణలా ఉండే ఇవి కుచించుకుపోవడం వల్ల భవిష్యత్‌లో నీటి లభ్యతలో ఇబ్బందులు ఎదురవ్వడం ఖాయం. అంతేకాదు జలచరాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతుంది' అని మసాచుసెట్స్ యూనివర్సిటీకి చెందిన ఇంజనీర్ జొనాథన్ ఫ్లొరెస్ అన్నాడు.హిమాలయ ప్రాంతంలోని మంచుపై కాలుష్యం ప్రభావం - మానవాళిపై దాని దుష్పరిణామాలపై ఏజీయూ పరిశోధకులు అధ్యయనం చేశారు. హిమాలయ ప్రాతంలోని నదీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులను నోట్ చేశారు. వీళ్ల స్టడీ ప్రకారం 2100 నాటికి హిమానీనదాల శాతం 29 నుంచి 67 శాతం వరకూ తగ్గే అవకాశముందని పరిశోధకులు చెబుతున్నారు. క్లోరోఫ్లోరో కార్బన్‌ల కారణంగా భూతాపం పెరుగుతుండడం వల్ల మంచు కరిగి నదుల్లో నీటి శాతం ఎక్కువవుతోంది. ఫలితంగా నదీ తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు తీవ్ర దుష్పరిణామలు ఎదుర్కోంటారని ఏజీయూ పరిశోధకులు అంటున్నారు.

# మను బకర్‌పైనే ఆశలు

## నేటినుంచి ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం




**షైమ్‌కెట్(కజకిస్తాన్)**- ప్రజా స్వేచ్ఛ

16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. భారత షూటింగ్ జట్టుకు పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన మను బకర్ సారథ్యం వహించనుంది. సరబ్‌జ్యోత్ సింగ్, సప్నిల్ కైశాలే గైర్హాజరీలో భారత షూటర్ల మహిళా జట్టు ఈ టోర్నీ బరిలో దిగుతోంది. శనివారం ప్రిలిమినరీ, క్వాలిఫికేషన్ రౌండ్‌లు, 18న ఫైనల్ జరగనుంది. ఎయిర్ రైఫిల్, 50మీ. రైఫిల్ 3పొజిషన్, ఎయిర్ పిస్టల్, 25మీ. ర్యాపిడ్ ఫైర్ పిస్టల్, ట్రాప్, స్కీట్ పురుషుల, మహిళల విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. ఇక మిక్స్‌డ్ విభాగంలో ఎయిర్ రైఫిల్, ఎయిర్ పిస్టల్, ట్రాప్ మిక్స్‌డ్ టీమ్, స్కీట్ మిక్స్‌డ్ టీమ్ విభాగాల్లో రేసులో ఉన్నారు.

# బ్లాక్ మెయిల్‌కు భారత్ తలవంచే రోజులు పోయాయ్.

**న్యూఢిల్లీ** - ప్రజా స్వేచ్ఛ

ఎన్నో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవమని ప్రధాని మోదీ అన్నారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండుగ అన్న ఆయన.. సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయమని చెప్పారు. కోట్ల మంది త్యాగాలతో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఒకే దేశం.. ఒకే రాజ్యాంగం కోసం ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీర జవాన్లకు సెల్యూట్ చేశారు. వీరజవాన్లకు జవాన్లకు సెల్యూట్ చేసే అవకాశం తనకు దక్కిందని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడులక సందర్భంగా ప్రధాని మోదీ వరుసగా 12వ సారి ఎర్రకోటపై జాతీయజెండా ఎగురవేశారు. అనంతరం జాతినుద్దేశించి ప్రసంగించిన మోదీ.. బ్లాక్ మెయిల్‌కు భారత్ తలవంచే రోజులు పోయాయన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో మన దేశ సత్తా చాటామని చెప్పారు. అణుబాంబు బెదిరింపులను సహించేది లేదంటూ దాయాది పాకిస్థాన్‌కు హెచ్చరికలు జారీచేశారు. సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదన్నారు. నీరు, రక్తం కలిసి ప్రవహించవని మళ్లీ చెబుతున్నానని వెల్లడించారు. సింధూ జలాలను భారత భూభాగానికి మళ్లించాలన్న ఆలోచనలో మార్పు లేదని స్పష్టం చేశారు. 'ఉగ్రవాదం మానవాళి మనుగడకే ముప్పు. పహల్గాంలో మతం పేరుతో ఉగ్రవాదులు నరమేథం సృష్టించారు. భార్య ముందే భర్తలను చంపేశారు. పిల్లల ముందే తండ్రిని చంపేశారు. మతం అడిగి మరీ మారణహోమం సృష్టించారు. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం. యావత్



దేశం ఆగ్రహంతో రగిపోయింది. మన సైన్యం పాక్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. ఆపరేషన్ సిందూర్‌తో మన దేశ సత్తా చాటాం. మన సైనికులు ఊహకందని విధంగా శత్రువులను దెబ్బతీశారు. శత్రుమూకలను ఎప్పుడు ఎలా మట్టుబెట్టాలో సైన్యం నిర్ణయిస్తుంది. లక్ష్యం, సమయం ఎంచుకునే స్వేచ్ఛ త్రివిధ దళాలకే ఇచ్చాం. ఆపరేషన్ సిందూర్ హీరోలకు నా సెల్యూట్. ఇకపై భారత్ ఎవరి బ్లాక్ మెయిల్ నడవదు. నీళ్లు, రక్తం కలిసి ప్రవహించలేవని మళ్లీ చెబుతున్నా. ఉగ్రవాదులకు సాయం చేసే వారినీ వదలిపెట్టం. బ్లాక్ మెయిల్‌కు పాల్పడితే ధీటుగా జవాబిస్తాం. ఎన్నో ఏళ్లుగా అణుబాంబుల పేరిట బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. అలాంటి బెదిరింపులకు భారత్ భయపడదనే విషయాన్ని తేల్చి చెప్పాం. సింధూ నది జలాలపై భారత్‌కు పూర్తి హక్కులున్నాయి. ఏడు దశాబ్దాలుగా మన రైతులు ఇబ్బంది పడ్డారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలకు వాటిని తరలిస్తాం. సింధూ నదిలో నీరు భారతీయుల హక్కు. సింధూ ఒప్పందాన్ని అంగీకరించే ప్రసక్తే లేదు. దీనిపై ఎప్పటికీ చర్చల ప్రసక్తే లేదు. ఆపరేషన్ సిందూర్‌తో మేడిన్ ఇండియా సత్తా ప్రపంచానికి చాటి చెప్పాం. ఆత్మనిర్భర్ అంటే డాలర్, పౌండ్‌పై ఆధారపడటం కాదు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. ఇప్పుడు స్వయం సమృద్ధి దిశగా నడుస్తోంది. న్యూక్లియర్ ఎనర్జీపై భారత్ చొరవ చూపిస్తోంది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా స్వయం సమృద్ధిపై వెనక్కి తగ్గేది లేదు. ప్రతీ రంగంలో భారత్ అడుగులు ముందుకు వేస్తోంది. 2030లోగా భారత్‌లో 50 శాతం క్లీన్ ఎనర్జీ తీసుకురావడం లక్ష్యం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయం సమృద్ధి కాదు. స్వయం సమృద్ధి అంటే సమున్నతంగా నిలబడటం. మేక్ ఇన్ ఇండియా నినాదం రక్షణ రంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. టెక్నాలజీ సాయం కోసం భారత్ ఇప్పుడు ప్రపంచాన్ని అర్థించడం లేదు. ప్రపంచ దేశాలకు సాయం, టెక్నాలజీ అందిస్తున్నాం. ఆత్మ నిర్భర్ భారత్‌తో మన సామర్థ్యం ప్రపంచ దేశాలకు తెలిసింది. సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ వైపు యువత దృష్టి సారించాలి. ఫైటర్ జెట్లకు మేడిన్ ఇండియా ఇంజిన్లపై దృష్టిపెడతాం. కొత్త ఇందనాల అభివృద్ధితో పెట్రోలియం దిగుమతులు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2047 నాటికి న్యూక్లియర్ ఎనర్జీని 10 రెట్లు పెంటాలని నిర్ధేశించుకున్నాం. 10 కొత్త అణు రియాక్టర్లపై వేగంగా పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచమంతా కీలక ఖనిజాల చుట్టే తిరుగుతున్నది. ఈ విషయంలో స్వయం సమృద్ధికి కృషి చేస్తున్నాం. ఖనిజాల కోసం 1200 ప్రాంతాల్లో పరిశోధనలు జరుగుతున్నాయి. త్వరలో మేడిన్ ఇండియా చిప్స్ మార్కెట్‌ను ముంచెత్తనున్నాయి. సెమీ కండక్టర్ల విషయంలో భారత్ ఎప్పుడో ఆలోచన చేసింది.

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

(మొదటి తరువాయి)

కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ–డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు–న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

## ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

(మొదటి తరువాయి)

ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్ర్య దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

(మొదటి తరువాయి)

గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

(మొదటి తరువాయి)

మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ

(మొదటి తరువాయి)

ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇది నిరంతర పక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు. ఆర్టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకంటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షాలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటు–న్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. సోలార్ బస్సులు, ఇందిరా క్యాంటీన్ లకు యజమానులుగా మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని, వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేలా కార్యక్రమాలు చేపడుతున్నామని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లాను రోడ్లు, మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచుతామని, వైద్య శాఖ తరుపున పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ద్వారా చికిత్స అందిస్తున్నామని, హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ- ఇంజనీరింగ్ కాలేజీ నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నామని, ఎఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుందని పొన్నం వివరించారు.

# ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం

(మొదటి తరువాయి)

ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు- కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు- వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు- కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు- చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50–60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీస్టీలో మార్పులు తెస్తామని అన్నారు.భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు- వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోడీ అన్నారు.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

(మొదటి తరువాయి)

సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శతృవులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ–పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు-బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు- వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ–డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు- సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం.

# రాహుల్‌కు కనీస అవగాహన లేదు

(మొదటి తరువాయి)

అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు- గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ–లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## సంపాదకీయం

# ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు-చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు-, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిథిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిథిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది.ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

# తెలంగాణ పోలీస్ భేష్



## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ - ప్రజా స్వేచ్ఛ**

విధి నిర్వహణలో తెలంగాణ పోలీసుల సేవలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా కేంద్ర హోంశాఖ రాష్ట్రానికి చెందిన 21 మంది పోలీసులకు పతకాలు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. "పతకాలు సాధించి తెలంగాణ ప్రతిష్టను దేశ స్థాయిలో చాటి చెప్పిన పోలీసు, ఫైర్, హోంగార్డు సిబ్బందికి నా అభినందనలు. విధి నిర్వహణలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి ప్రతిష్టాత్మక శౌర్య పతకానికి ఎంపికైన కట్రావత్ రాజు నాయక్‌కు ప్రత్యేక అభినందనలు" అని సీఎం పేర్కొన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మానవ జీవితంలో గీత బోధనలు ఎంతో ప్రభావశీలమైనవని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మానవుడి ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు కొలువై ఉంటారని తెలిపారు. శ్రీమహావిష్ణువు దశావతారాలలో శ్రీకృష్ణావతారం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దుష్టసంహారం కోసం మానవుడిగా జన్మించి మానవాళికి ఎంత అవసరమైన భగవద్గీతను ప్రబోధించారని వివరించారు. శ్రీకృష్ణతత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి పనిలో విజయం సాధించవచ్చని తెలిపారు. కృష్ణ భగవానుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు.

# క్లౌడ్ బరస్ట్ ....శిథిలాల కింద 500మందికి పైగా ఉండవచ్చు

**హైదరాబాద్ - ప్రజా స్వేచ్ఛ**

జమ్ము కశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో క్లౌడ్ బరస్ట్ విలయం సృష్టించిన విషయం తెలిసిందే. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ దుర్ఘటనపై నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. "శిథిలాల కింద 500 మందికి పైగా చిక్కుకొని ఉండవచ్చు. కొందరు అధికారులు ఈ సంఖ్య వెయ్యి దాటవచ్చని చెబుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇది అత్యంత బాధాకరమైన సమయం" అని ఆయన విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీనగర్‌లో ప్రసంగించిన ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తన ప్రసంగాన్ని కిష్త్వార్ మృతులకు సంతాపం తెలుపుతూ ప్రారంభించారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. గురువారం మధ్యాహ్నం చశోతి గ్రామంలో కుంభవృష్టి కారణంగా కనీసం 60 మంది మరణించారని, మరో 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా గ్రామం తీవ్రంగా నష్టపోయింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కిష్త్వార్ పరిస్థితిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తనకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారని, సహాయక చర్యల గురించి ఆయనకు వివరించినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. అయితే, ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. "వాతావరణ శాఖ నుంచి ముందస్తు హెచ్చరికలు ఉన్నప్పటికీ ఈ ప్రాణనష్టాన్ని ఎందుకు ఆపలేకపోయామనే దానిపై మనం జవాబుదారీగా ఉండాలి. విలువైన ప్రాణాలను కాపాడటంలో ప్రభుత్వం, పరిపాలనా యంత్రాంగం వైఫల్యం చెందిందా అనే కోణంలో ఆత్మపరిశీలన చేసుకోవాలి" అని ఆయన అన్నారు.

# తొలిసారిగా చైనాలో హ్యూమనాయిడ్ రోబోట్ వరల్డ్ గేమ్స్

**-16 దేశాల నుంచి 280 జట్లు**

**-బాక్సింగ్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, రన్నింగ్ రేసుల్లో పాల్గొన్న చిట్టీలు**

**బీజింగ్: - ప్రజా స్వేచ్ఛ**

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన రోబో సినిమాలో చిట్టీ చేసిన విన్యాసాలు చూసి మనమంతా ఆశ్చర్యానికి, ఆనందానికి గురై ఉంటాం. లేదా అది సినిమా కాదా అని సరిపెట్టుకుని ఉండిఉంటాం. అయితే అంతకు మంచి అద్భుతం చైనాలో చోటు చేసుకుంది. చైనాలోని బీజింగ్‌లో తొలిసారిగా హ్యూమనాయిడ్ రోబోట్ వరల్డ్ గేమ్స్ ప్రారంభమయ్యాయి. ఇక్కడ రోబోలు బాక్సింగ్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, రన్నింగ్ రేసు, కుంగ్ ఫూ, డాన్స్, ఔషధాలు వేరు చేయడం.. వంటి పోటీల్లో పాల్గన్నాయి. ఈ పోటీల్లో కొన్నిసార్లు ఒకదాన్ని ఒకదాన్ని ఒకటి ఢకొని కొన్ని రోబోలు కిందపడిపోయినా, పోటీలు ఆసక్తికరంగా సాగాయి. ప్రేక్షకులు సంతోషంతో చప్పట్లు కొట్టారు. ఈ గేమ్స్‌లో



16దేశాల నుంచి 280 జట్లు పాల్గంటున్నాయి. 26 ఈవెంట్‌ల్లో 500కంటే ఎక్కువ పతకాల కోసం పోటీపడ్డాయి. 1500 మీటర్ల రన్నింగ్ రేసును ఒక రోబో 6నిమిషాల 29:37సెకన్లలో పూర్తి చేసింది. ఇది మానవ రికార్డుకు (3 నిమిషాల 26 సెకన్లు) చాలా దూరంలో ఉంది. అయినా ఒక రోబో ఇలా పరుగు పందెం పూర్తి చేయడం ఆందర్నీ ఆకట్టుకుంది. ఫుట్‌బాల్ విభాగంలో చైనా జట్లు నైపుణ్యం చూసి తాను ఆశ్చర్యపోయాయని డచ్ నుంచి జూస్ట్ వీర్‌హీమ్ తెలిపారు. ఈ రోబోటిక్ రంగంలో వారు (చైనా) చాలా వేగంగా ప్రపంచ నాయకత్వ స్థాయికి చేరుకుంటారని తాను భావిస్తున్నట్లు చెప్పారు. మూడు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. 2022 వింటర్ ఒలింపిక్స్ కోసం నిర్మించిన నేషనల్ స్పీడ్ స్కేటింగ్ ఓవరల్‌లో ఈ పోటీలు జరుగుతున్నాయి. 22 డాలర్ల నుంచి 80 డాలర్ల వరకూ టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. కృత్రిమ మేధస్సుతో నడిచే రోబోట్‌లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్న నేపథ్యంలో ఈ గేమ్స్ ప్రారంభమయ్యాయి. ఈ సాంకేతిక రంగంలో చైనా తన సామర్థ్యాన్ని, ప్రపంచ పోటీతత్వాన్ని ప్రపంచానికి ప్రదర్శించాలనుకుంటుంది. రోబోటిక్స్, ఎఐ వంటి సాంకేతిక స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి చైనా ఈ ఏడాది మార్చిలో ఒక ట్రిలియన్ యువాన్ల (సుమారు 119 బిలియన్ డాలర్లు) ప్రణాళికలను ప్రకటించింది. అలాగే రోబోటిక్స్ ఈవెంట్స్‌ను నిర్వహించడం చైనాకు ఇదే మొదటిసారి కాదు. గత కొన్ని నెలల క్రితమే ప్రపంచంలో మొట్టమొదటిసారిగా హ్యూమనాయిద్ రోబోట్ మారథాన్, రోబోట్ కాన్ఫరెన్స్, హ్యూమనాయిడ్ రోబోట్ల కోసమే ఉద్దేశించిన రిటైల్ స్టోర్స్‌ను ప్రారంభించడం.. వంటివి నిర్వహించడం చేసింది.

# రాష్ట్రాల అధికారాలను లాక్కునే యత్నం

**కేంద్రంపై తమిళనాడు సిఎం స్టాలిన్ విమర్శ**

**చెన్నై - ప్రజా స్వేచ్ఛ**

: రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న అధికారాలను లాక్కోవడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ విమర్శించారు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిధుల పంపిణీ లేదా బదిలీలో వివక్షత కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపై ఆధారపడాల్సిన వస్తోందన్నారు. అలాగే కేంద్ర చట్టాలు, కోర్టు తీర్పుల ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సి వస్తోందన్నారు. విద్య, ఆరోగ్య సంరక్షణస్త్ర వంటి కీలక రంగాల్లో రాష్ట్రాల అధికారాలను లాగేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చాలా సన్నిహితంగా వుంటాయని, అటువంటపుడు వారికి మరిన్ని అధికారాలు వుండాలని స్టాలిన్ స్పష్టం చేశారు. రాష్ట్రాలకు రావాల్సిన నిధుల్లో వాటాలు, అధికారాలను



పునరుద్ధరించడానికి రాజ్యాంగపరమైన చర్యలొక్కటే ఏకైక మార్గమని ఆయన పేర్కొన్నారు. రాజకీయ,చట్టపరమైన పోరాటాల ద్వారా మాత్రమే మనం మన హక్కులను, అధికారాలను, నిధుల్లో వాటాలను పరిరక్షించుకోగలమని, అటువంటి పోరాటాలకు సమయం ఆసన్నమైందని అన్నారు. నిజమైన ఫెడరల్ భారతదేశమే బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశంగా ప్రకాశించగలదని స్టాలిన్ పేర్కొన్నారు.

# త్యాగాలతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుందాం

**జాతీయ జెండావిష్కరణలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపు**





హైదరాబాద్ – ప్రజా స్వేచ్ఛ
ఎందరో మహానుభావుల త్యాగాలు, జైలు జీవితాలు, ప్రాణత్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సాహసోపేతమైన సాహసాలతో బ్రిటీష్ వారిని తరిమికొట్టామని గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన జాతీయ జెండాను ఎగురు వేశారు. అనంతరం మాట్లాడుతూ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం తొమ్మిదేండ్లు జైలు జీవితాన్ని గడిపారని తెలిపారు. వారి త్యాగాలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముందన్నారు. ఆర్ఎస్ఎస్ నాయకులు బ్రిటీష్ పాలకుల అడుగులకు, మడుగులొత్తారని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం వద్దంటూ బ్రిటీష్ ప్రభుత్వంలో అధికారం పంచుకోవడమే పరమావధిగా భావించారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పెట్టుబడిదారుల ప్రయోజనాలను రక్షిస్తోందని ధ్వజమెత్తారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడంతో పేదలపై తీవ్ర భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీని హత్య చేసిన గాడ్సే వారసులే ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్నారని చెప్పారు. అలాంటి నాయకులే అధికారంలోకి వచ్చేందుకు విపరీతంగా ఓట్ల దొంగతనం చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ నిరూపించారని తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తులను ఓటర్ జాబితా నుంచి తొలగించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఓట్ల తొలగింపుపై సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందని గుర్తు చేశారు. మహారాష్ట్రలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందనీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయామో అర్థం చేసుకోవాలని కోరారు. సింగల్ బెడ్ రూమ్ ఇంట్లో 45 ఓట్లు ఎలా ఉంటాయని చెప్పారు. భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన తెలుసుకున్నారని చెప్పారు. జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు దక్కాలంటూ రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. కులగణన చేసి బీసీ బిల్లు తీసుకురావడంతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధి నిరూపించుకున్నారని కొనియాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట పదేండ్లుగా కేసీఆర్ పేద ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో%ూ%పేదల కండ్లల్లో ఆనందం కనిపిస్తున్నదని తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో ముందుకు పోతున్నాయన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (టీం రేవంత్ రెడ్డి రాష్ట్ర నాయకులు)






ఘట్కేసర్ ప్రతినిధి – ప్రజా స్వేచ్ఛ
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ మున్సిపాలిటీలోని రాజీవ్ గృహకల్ప డాక్టర్ ప్రకాష్ రావు నగర్ ఎల్ ఐ జి అన్నోజిగూడ పలు ప్రాంతాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన టీం రేవంత్ రెడ్డి రాష్ట్ర నాయకులు పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాలని ఆ మహానీయుల పోరాటాల త్యాగ ఫలితమే ఈరోజు మనం ఈ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నామని ఈ సందర్భంగా మహనీయులకు స్వతంత్ర సమరయోధులకు జోహార్లు తెలుపుతూ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ తరఫున పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం


**టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, – ప్రజా స్వేచ్ఛ**
పార్టీ తరఫున పేద ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో మూసాపేట జనతా నగర్ లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నిర్వాహకులను అభినందించారు. 250 మందికి ఉచిత ఈసీజీ కంటి రక్త బిపి షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు. 67 మందికి కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మయ్య గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్ప రెడ్డి ,పొన్నం తరుణ్, బొమ్మక్ అజయ్, సునీల్ యాదవ్ , కామినేని వాసు, గోవింద్, శ్రావణ్, రమణ, సోను కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ జి కె మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**–ముఖ్య అతిథిగా పాల్గొన్న తొమ్మిదో వార్డు మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి**





**ప్రజా స్వేచ్ఛ ఘట్కేసర్ ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్పలో ని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు విద్యార్థిని విద్యార్థుల మధ్యన ప్రధానోపాధ్యాయులు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోచారం మున్సిపాలిటీ తొమ్మిదో వార్డు మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి పాల్గొన్నారు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధానోపాధ్యాయులు సురేష్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి పాఠశాల ఆవరణలో ఏర్పర్చిన సరస్వతి దేవి విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి జాతీయ పతాకానికి సెల్యూట్ చేశారు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడానికి ప్రాథమిక విద్య పునాది లాంటిదని విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎప్పటిలాగే భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని విద్యార్థులు బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జంగారెడ్డి మరియు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ ధనలక్ష్మి 9వ వార్డు మాజీ అధ్యక్షులు ఏదుల్ల శ్రీను గౌడ్ కరుణాకర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## ఫామ్ హౌస్ లో బర్త్ డే పార్టీని భగ్నం చేసిన పోలీసులు

**(మొయినాబాద్) – ప్రజా స్వేచ్ఛ**
మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం శివారులో గల ఎస్కే ఫామ్ హౌస్ లో విదేశీయులు నైజీరియా ఉగాండా వాసులు ఉన్నట్లుగా సమాచారం అందుకున్నారు పోలీసులు. బర్త్ డే పార్టీలో విదేశీ మద్యంతోపాటు గంజాయి కూడా ఉన్నట్లు సమాచారం వచ్చిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా బర్త్ డే పార్టీ జరుపుకుంటున్నట్టు పోలీసులకు సమాచారం వచ్చిందని పోలీసులు తెలిపారు. ఈ పార్టీలో పురుషులు మహిళలు మొత్తము విదేశీ మహిళలతో కలిపి 51 మంది ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. ముగ్గురు మహిళలకు గంజాయి పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. మిగతా వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు





**ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి**
మెదక్ జిల్లాలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా అంతట ఘనంగా జరిగాయి. ప్రతి కార్యాలయాల వద్ద , స్వచ్ఛంద సంస్థల వద్ద, పాఠశాల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, గ్రామ పంచాయతీల వద్ద త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఇది ఇలా ఉండగా జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్వెంకటస్వామిముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో మెదక్ జిల్లా మొత్తం స్వాతంత్ర దినోత్సవ వేడుకల తో పండగ వాతావరణం తలపించింది. వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ సేవలందించినఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయిమెంట్ అవార్డులు అందజేయడంజరిగింది. విద్యార్థులకు పలు సాంస్కృతిక పోటీల్లో, క్రీడల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

## అవార్డు అందుకున్న చేగుంట ఎంపీడీవో



**ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి (రాము)**
స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చేగుంట ఎంపీడీవో టీ చిన్నారెడ్డి ఉత్తమ ఎంపీడీవో అవార్డును అందుకున్నారు. అన్ని పనుల్లో తన సిబ్బందిని ప్రోత్సహిస్తూ, తన విధులను అంకితభావంతో నిర్వర్తిస్తూ బెస్ట్ ఎంప్లాయిమెంట్ అవార్డు కు ఆయన ఎంపికై స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్వెంకటస్వామిచేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చిన్నారెడ్డిని తోటి ఉద్యోగులు, క్రింది స్థాయి ఉద్యోగులు మున్ముందు మరిన్ని అవార్డులు అందుకోవాలని అభినందనలతో ముంచెత్తారు. ముందు ముందు కూడా ఇలాగే తన విధులను అంకితభావంతో నిర్వర్తిస్తానని ఎంపీడీవో చిన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# అకాల వర్షానికి కూలిన ఇల్లు

-మల్కిమియాన్ పల్లి లో మూడు ఇండ్లు నేలమట్టం.
-తక్షణమే స్పందించిన ఎం.రవి నాయక్,ఆర్ఐ.తిరుపతయ్య



– ప్రజా స్వేచ్ఛ ఆగస్టు 15 ఘనపూర్ ప్రతినిధి
ఘనపూర్ మండలం, మల్కిమియన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో అకాల వర్షాలకు నేలమట్టమైన ఇండ్లను ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & జిల్లా దిశ కమిటీ మెంబర్ మూడవత్ రవి నాయక్, మరియు మండల ఆర్ ఐ. తిరుపతయ్య స్వయంగా వెళ్లి పరిశీలించడం జరిగింది. ఇటీవల ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎదిరే చెన్నమ్మ,మహ్మద్ హబీబా, కప్పేట చెన్నమ్మ,నిరుపేద ఇండ్లు కూలిపోవడం జరిగింది. ఒకవైపుకు ఒరిగిపోతున్న సమయంలో వెంటనే బయటికి పరుగులు తీయడంతో ప్రాణా నష్టం తప్పిందని బాధితులు అన్నారు.తమకు నిల్వ,నీడ, లేకుండా పోయిందని,కట్టు బట్టలతో ఇంటి నుంచి బయటికి వచ్చామని బాధితులు ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే పడిపోయిన ఇండ్లను పరిశీలించి,తమకు ప్రభుత్వం తరఫున న్యాయం చేయాలని బాధితులు కోరారు.ప్రభుత్వం తరఫున అన్ని విధాల న్యాయం చేసి బాధితులకు పునరావసం ఏర్పాటు చేపిస్తామని ఎం.రవి నాయక్, ఆర్ ఐ.తిరుపతయ్య,గ్రామ సెక్రెటరీ రాజు,హామీ ఇవ్వడం జరిగింది.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



ప్రజా స్వేచ్ఛ
ప్రతినిధి జగ్గంపేట ఆగస్టు 15
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఇవాళ పిఠాపురం లో మర్యాదపూర్వకంగా కలిసి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జగ్గంపేట నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లి, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజా స్వేచ్ఛ ఆగస్టు 15 మెదక్ జిల్లా ప్రతినిధి
స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.79 వ స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలకు, మరియు జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి అదనపు ఎస్పీ గారు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఎందరోత్యాగధనులపలితం, నేడుదేశప్రజలంతాస్వేచ్ఛవాయువులు పిలుస్తూ స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని కావున వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తమ వంతు బాధ్యతగా దేశ సేవ కొరకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ప్రశంస పత్రం అందజేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్




– ప్రజా స్వేచ్ఛ
జగ్గంపేట ప్రతినిధి
విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్నారు. కాకినాడలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జగ్గంపేట సిఐకు శ్రీనివాస్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎస్పీ బిందు మాధవ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ దగ్గర జెండా ఆవిష్కరణ చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

– ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి
వనపర్తి తెలంగాణ భవన్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి,జెండా ఆవిష్కరణ చేసి,జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరెండు జాతీయ పార్టీల కబంధ హస్తాలనుండి తెలంగాణకు స్వాతంత్రం తెచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టును తప్పుపట్టిన కుహన మేధావి వర్గం.భారీ వ్యయంతో నిర్మించే బనకచర్లను ఎట్లా సమర్థిస్తారు...?79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీ వ్యయంతో నిర్మించినారని,విమర్శించే కుహన మేధావి వర్గం తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తూ 82వేల కోట్లతో ఎన్నో ఎత్తిపోతల ద్వారా చంద్రబాబు నిర్మించే



బనకచర్లను ఎందుకు వ్యతిరేకించరని ఆయన ఘాటుగా విమర్శించారు.మరో స్వాతంత్ర పోరాటం మాదిరిగా ఉద్యమం నడిపి 10 ఏండ్ల అధికారంలోసాగు,తాగు,విద్యా,వైద్యం రంగాలలో తెలంగాణను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపినామని అన్నారు కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా నీళ్లు అందించి పంజాబ్ తర్వాత వ్యవసాయ ఉత్పత్తుల సాధించి రైతులను రాజులుగా మలిచింది బి.ఆర్.ఎస్ ప్రభుత్వమని అన్నారు.తెలంగాణ మళ్ళీ అభివృద్ధి పథంలో నడవాలంటే మరోసారి కె.సి.ఆర్ ని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, గంధం పరం జ్యోతి,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, వనం రాములు,బాలరాజు, కర్రెస్వామి,దిలీప్ రెడ్డి, సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్,జాత్రునాయక్,వేణు నాయుడు,మాజీ కౌన్సిలర్స్ కాగితాల లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ,ఉంగ్లం తిరుమల్,నాగన్న యాదవ్, కంచ రవి,గులాం ఖాదర్ ఖాన్, ఎల్లారెడ్డి,ఎద్దుల సాయికుమార్,ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్,రమేష్ నాయక్, మతీన్,చిట్యాల రాము, జోహెబ్ హుసేన్,నందిమల్ల. రమేష్,సేనాపతి,ఇమ్రాన్, నందిమల్ల రమేష్,మహేశ్వర్ రెడ్డి,బాగ్యరాజ్,బెంగాలీ రఘు,గంధం విజయ్, నదిమల్ల సుబ్బు,ఆరీఫ్,వజ్రాల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





-సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత
-జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష

ప్రజా స్వేచ్ఛ రామన్నపేట ప్రతినిధి
యాదాద్రి జిల్లా జిల్లా, రామన్నపేట మండలలోని సీనియర్ సివిల్ కోర్టు అవరణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ మజీద్ అధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత,జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష లు పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ ముందుగా హాజరైన ప్రతి ఒక్కరికీ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితంగానే ఈ స్వాతంత్ర్యం వచ్చిందని,ఈ రోజు ఇంత సంతోషంగా వేడుకలు జరుపుకోవడానికి ముందు ప్రతి ఒక్కరినీ గుర్తు చేసుకోవాలని అన్నారు.వారు మనకి తెచ్చిన ఈ స్వాతంత్ర్యం వల్లనే ఈ వ్యవస్థ నడుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, ఇతర న్యాయవాదులు, యుపీఎస్ స్కూల్ విద్యార్థులు,కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనపై కీలక దృష్టి

సర్కారు పాలసీ, నిర్మాణరంగం గ్రోత్ ఇంజిన్స్
- రాజకీయ నేతల అపోహలతో నష్టపోవద్దు
- విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నోళ్లం..మిమ్మల్ని వదులుకుంటామా?
- స్థానికులకే తొలి ప్రాధాన్యత
- అభివృద్ధి పనుల అనుమతుల కోసం ఢిల్లీ వెళ్లడం కూడా తప్పేనా?
- క్రెడారు ప్రాపర్టీ షోలో సీఎం రేవంత్‌రెడ్డి





హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
విద్యుత్, నీటి వసతి, రవాణా వంటి మౌలిక సదుపాయాలు బాగుంటేనే పెట్టుబడులు విరివిగా వస్తాయనీ, అందుకే తెలంగాణలో మౌలిక సదుపాయాల కల్పనపై తమ ప్రభుత్వం కీలక దృష్టి సారించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నొక్కి చెప్పారు. రాజకీయ నేతల అపోహలను నమ్మొద్దనీ, వాటికి ఊతమిచ్చి నష్టపోవద్దని క్రెడారు ప్రతినిధులకు సూచించారు. విదేశాలకెళ్లి మరీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నోళ్లం.. ఇక్కడే పుట్టి.. ఇక్కడి నేలపైనే పెట్టుబడి పెడుతున్నవారిని ఎలా విస్మరిస్తామని అన్నారు. స్థానికులకు తొలి ప్రాధాన్యమిస్తామని భరోసానిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 'క్రెడారు హైదరాబాద్ ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అపోహలు సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నవారికి కనువిప్పు కలిగేలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన క్రెడారు ప్రతినిధులను అభినందించారు. ప్రభుత్వ పాలసీ, నిర్మాణ రంగం రెండూ రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్ లాంటివన్నారు. నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలున్నా పాలసీపరమైన పెరాలసిస్ లేకుండా చూడటం వల్లనే ప్రపంచంతో హైదరాబాద్ నగరం పోటీపడుతోందని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత కూడా తమ ప్రభుత్వంపై ఉందన్నారు. తాను సగటు మధ్యతరగతి ఆలోచనలున్న సీఎంననీ, సమాజ శ్రేయస్సు కోసమే ఎక్కువ ఆలోచిస్తానని స్పష్టం చేశారు. పెట్టుబడిదారులు అడిగిన వాటన్నింటికీ అంగీకరించకపోవచ్చు, సహకరించకపోవచ్చుగానీ ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసానిచ్చారు. మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి చొరవతో తెలంగాణకు మెట్రో వచ్చిందనీ, కానీ, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేండ్లలో విస్తరణ జరగలేదని వాపోయారు. మెట్రో విస్తరణ జరిగి ఉంటే హైదరాబాద్‌లో కొంత మేరకైనా ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించేదని అభిప్రాయపడ్డారు. జనసాంద్రత ఎక్కువున్న నగరాల్లో మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్ పెరగాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. షామీర్‌పేట్, మేడ్చల్ వరకు మెట్రో విస్తరణకు కృషి చేస్తున్నామని తెలిపారు. మహానగరం ప్రతిష్టపెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నొక్కి చెప్పారు.

**కేంద్రం అనుమతులు తెచ్చుకోవడం కూడా తప్పేనా?**
తాను మాటమాటకీ ఢిల్లీ వెళ్తున్నానని టార్గెట్ చేసి కొందరు మాట్లాడటాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తప్పుబట్టారు. మెట్రో, మూసీ, తదితర అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి అవసరం లేదా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ఉంటే అక్కడకు కాకుండా ఇంకెక్కడికి వెళ్తారని నిలదీశారు. ఢిల్లీలో సీఎంకు బంగళా ఇచ్చింది నెలకు నాలుగు రోజులు అక్కడకెళ్లి కేంద్రంతో కొట్లాడి అనుమతులు తెచ్చుకోవడానికేననీ, ఆ బంగళాను ఫామ్‌హౌస్‌లా వాడుకుని దావత్‌లు చేసుకోవడానికి కాదని స్పష్టం చేశారు.

# బిజినెస్

## ఢిల్లీలో బిఎస్ఎన్ఎల్ 4జి మొబైల్ సేవలు ప్రారంభం




**న్యూఢిల్లీ**
: ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ ఢిల్లీలో తన 4జి మొబైల్ సేవలను ప్రారంభించినట్లు ప్రకటించింది. దీంతో దేశ రాజధానిలో సంస్థ సేవలను మెరుగుపరచడంలో ఇది ఒక కీలక మైలురాయి అని పేర్కొంది. బిఎస్ఎన్ఎల్ స్వదేశీ సాంకేతికతను ఉపయోగించి 700 మెగాహెర్ట్జ్, 2100 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రం బ్యాండ్‌లలో 4జి నెట్‌వర్క్‌ను విజయవంతంగా విస్తరించినట్లు వెల్లడించింది. ఈ సేవలు పంజాబ్‌లో పైలట్ దశలో 40-45 మెగాబిట్స్ పర్ సెకండ్ వేగాన్ని నమోదు చేశాయి. ఇది అధిక నాణ్యత కనెక్టివిటీని అందించే బిఎస్ఎన్ఎల్ సామర్థ్యానికి నిదర్శనమని ఆ వర్గాలు తెలిపాయి. బిఎస్ఎన్ఎల్ దేశ వ్యాప్తంగా 1.12 లక్షల 4జి, 5జి టవర్లను ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉంది. ఈ విస్తరణతో బిఎస్ఎన్ఎల్ తన సేవలను ఆధునీకరించడం, పోటీలో ముందంజలో ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. "మా స్వదేశీ 4జి సాంకేతికతతో భారత్‌ను స్వయం సమృద్ధ టెలికాం శక్తిగా మార్చే దిశగా మేము అడుగులు వేస్తున్నాము. ఈ సేవలు ప్రతి భారతీయుడికి స్థోమతకు తగిన, నమ్మకమైన కనెక్టివిటీని అందించడానికి రూపొందించబడ్డాయి." అని బిఎస్ఎన్ఎల్ సిఎండి ఎ రాబర్ట్ జె రవి పేర్కొన్నారు. నెట్‌వర్క్ విస్తరణ, 4జి అప్‌గ్రేడ్‌తో రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్‌లకు బిఎస్ఎన్ఎల్ పోటీని ఇవ్వాలని నిర్దేశించుకుందని తెలుస్తోంది.

## స్థిరంగా బంగారం ధర..

భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం ధరలు ఇటీవల ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువ అయ్యాయి . అయితే ప్రస్తుతం మళ్లీ క్రమంగా కిందికి దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో (ఆగస్ట్ 15న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 01, 340కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 92, 890కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధరల్లో మార్పు లేదు. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 01, 490కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 93, 040కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 01, 340కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 92, 890కి చేరింది. వెండి ధరలు



నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)**

హైదరాబాద్‌లో రూ. 1, 01, 340, రూ. 92, 890
విజయవాడలో రూ. 1, 01, 340, రూ. 92, 890
ఢిల్లీలో రూ. 1, 01, 490, రూ. 93, 040
ముంబైలో రూ. 1, 01, 340, రూ. 92, 890
వడోదరలో రూ. 1, 01, 390, రూ. 92, 940
కోల్‌కతాలో రూ. 1, 01, 340, రూ. 92, 890
చెన్నైలో రూ. 1, 01, 340, రూ. 92, 890
బెంగళూరులో రూ. 1, 01, 340, రూ. 92, 890
కేరళలో రూ. 1, 01, 340, రూ. 92, 890
పుణెలో రూ. 1, 01, 340, రూ. 92, 890

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)
హైదరాబాద్‌లో రూ. 1, 26, 100
విజయవాడలో రూ. 1, 26, 100
ఢిల్లీలో రూ. 1, 16, 100
చెన్నైలో రూ. 1, 26, 100
కోల్‌కతాలో రూ. 1, 16, 100
కేరళలో రూ. 1, 26, 100
ముంబైలో రూ. 1, 16, 100
బెంగళూరులో రూ. 1, 16, 100
వడోదరలో రూ. 1, 16, 100
అహ్మదాబాద్‌లో రూ. 1, 16, 100


## బీఎండబ్ల్యూ కార్లు ప్రియం

న్యూఢిల్లీ,
జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ కొనుగోలుదారులకు మరోసారి షాకిచ్చింది. వచ్చే నెల 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల మాడళ్ల ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్టు తాజాగా ప్రకటించింది. అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థలో వచ్చిన మార్పులు, ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ తీవ్ర ఆటుపోటులకు గురికావడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని బీఎండబ్ల్యూ గ్రూపు ఇండియా ప్రెసిడెంట్, సీఈవో విక్రమ్ పవాహ్ తెలిపారు.ప్రస్తుతం సంస్థ రూ.46.9 లక్షలు మొదలుకొని రూ.2.6 కోట్ల లోపు ధర కలిగిన మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది. ప్రస్తుత పండుగ సీజన్‌లో మరిన్ని నూతన మాడళ్లను దేశీయ మార్కెట్లోకి విడుదల చేయనున్నట్టు ఆయన ప్రకటించారు.



## జులపాల జుట్టుతో జట్టులోకి.. సారథిగా 3 ఐసీసీ ట్రోఫీలు.. జర్ఖండ్ డైనమైట్ జర్నీ ఇది..!

భారత క్రికెట్‌లో మహేంద్ర సింగ్ ధోనీ పేరు చిరస్మరణీయం. కెప్టెన్‌గా మహీ భాయ్ మరెవరీకి సాధ్యం కాని రికార్డులు నెలకొల్పాడు. కపిల్ దేవ్ తర్వాత టీమిండియాకు వన్డే వరల్డ్ కప్ అందించిన రెండో సారథిగా చరిత్రకెక్కాడు ధోనీ. అంతేకాదు తొలి ఎడిషన్ పొట్టి ప్రపంచకప్‌ను భారత జట్టుకు అందించి 'జయహెూ నాయకా' అనిపించుకున్నాడీ ఝూర?ండ్ డైనమైట్. హెలిక్యాప్టర్ షాట్‌ను క్రికెట్‌కు పరిచయం చేసిందీ ఇతడే. ఐసీసీ ట్రోఫీల్లో మన జట్టు బలాన్ని చూపించిన తాలా.. సరిగ్గా ఐదేండ్ల క్రితం ఇదే రోజు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.తన హయాంలో జట్టుకు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించిన ధోనీ.. 2019లో తన కెరీర్ ముగించాడు. ఇంగ్లండ్ ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్ కప్ సెమీ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓటమి తర్వాత ఈ క్షణంలో నా



కెరీర్ ముగిసింది అని అభిమానులకు షాక్ ఇచ్చాడీ వెటరన్ ప్లేయర్. 1929 నుంచి నేను రిటైర్ అయినట్టుగా భావించండి అని ఒకే ఒక వ్యాఖ్యంలో ఆటకు వీడ్కోలు పలికాడీ దిగ్గజం. కివీస్ నిర్దేశించిన లక్ష్య ఛేదనలో జట్టును గెలిపించేందుకు శాయశక్తులా పోరాడాడు ధోనీ. అర్ధ శతకం బాదిన అతడు రవీంద్ర జడేజాతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు.అయితే.. మార్టిన్ గప్తిల్ విసిరిన మెరుపు త్రోకు రనౌట్‌గా వెనుదిరిగాడు. అంతే టీమిండియా ఓటమి ఖాయమైంది. అయ్యో.. టీమ్‌ను ఫైనల్ చేర్చలేకపోయాననే బాధతో ఆ క్షణమే అంతర్జాతీయ క్రికెట్‌కు అల్విదా పలకాలని మనసులో డిసైడ్ అయ్యాడు మహీ భాయ్. ఈ విషయాన్ని 2020 ఆగస్టు 15న అధికారికంగా వెల్లడించాడు. ఓవైపు వికెట్ కీపర్‌గా.. మరోవైపు విధ్వంసక ఆటగాడిగా, ఏడో స్థానంలో ఫినిషర్‌గా ఇలా ఎన్నో బాధ్యతల్ని సమర్థంగా నిర్వర్తించాడు ధోనీ. తన హెలిక్యాప్టర్ షాట్లతో అభిమానులను అలరించిన ఈ స్టార్ ఆటగాడు వన్డేల్లో 10,773, టెస్టుల్లో 4,876, టీ20ల్లో1,617 పరుగులు సాధించాడు.

## ఆస్ట్రేలియా గడ్డపై మెరిసిన అమ్మాయిలు

**రెండో వన్డేలో రెండు వికెట్ల తేడాతో గెలుపు**
**వన్డే సిరీస్ కైవసం**

బ్రిస్బేన్
ఇంగ్లండ్ గడ్డపై మెరిసిన భారత మహిళలు ఆస్ట్రేలియా-ఎతో జరిగిన వన్డే సిరీస్‌లోనూ రాణించారు. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా శుక్రవారం జరిగిన రెండో వన్డేలోనూ గెలిచి మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌కు ముందు జరిగిన టి20 సిరీస్‌లో 0-3తో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్-ఎ ఆ పరాభవానికి బదులు తీర్చుకుంది. బ్రిస్బేన్ వేదికగా శుక్రవారం జరిగిన రెండో వన్డేలో భారత్ 2 వికెట్ల తేడాతో ఆసీస్‌ను చిత్తుచేసింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్.. అలైస్సా హీలీ(91), కిమ్ గార్త్(41నాటౌట్) రాణించడంతో నిర్ణీత 50ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది. భారత బౌలర్లలో మిన్ను మణి (3/46), సైమా ఠాకోర్ (2/30) కట్టడి చేశారు. రాధా యాదవ్, టైటాస్ సాధు, ప్రేమా రావత్, తనుజా కన్వర్ తలో వికెట్ తీశారు. అనంతరం 266 పరుగుల లక్ష్య



ఛేదనకు దిగిన భారత్.. మరో బంతి మాత్రమే మిగిలుండగా 8 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. 193 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి ఓటమి కోరల్లో ఉన్న దశలో తనూజా కన్వర్(50), పేమా రావత్ (32నాటౌట్) అద్భుతమైన పోరాటపటిమ కనబర్చి భారత్‌ను గెలిపించారు. అంతకుముందు యస్టికా భాటియా(66), కెప్టెన్ రాధా యాదవ్(60) అర్ధ సెంచరీలతో రాణించారు. ఆసీస్ బౌలర్లలో జార్జియా, యామీ ఎడ్గర్, హేవర్డ్ తలో రెండేసి వికెట్లు తీయగా.. కిమ్ గార్త్ ఓ వికెట్ దక్కించుకుంది. నామమాత్రపు మూడో వన్డే 17న జరగనుంది. అనంతరం ఇరుజట్ల మధ్య ఒక అనధికారిక టెస్ట్ మ్యాచ్ కూడా జరగనుంది. ఈ మ్యాచ్ ఆగస్ట్ 21న ప్రారంభమవుతుంది.

# స్పోర్ట్స్

## అభిమానులకు గుడ్‌న్యూస్..

**భారత్‌కు విచ్చేస్తున్న ఫుట్‌బాల్ మాంత్రికుడు..!**



భారత్‌లోని క్రీడాభిమానులకు గుడ్‌న్యూస్. ఫుట్‌బాల్ మాంత్రికుడు క్రిస్టియానో రొనాల్డో త్వరలోనే ఇండియాకు వస్తున్నాడు. తన ఆటతో మన ప్రేక్షకులను అలరించేందుకు సిద్దమవుతున్నాడీ లెజెండ్. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్ కోసం ఈ స్టార్ ఫార్వర్డ్ మనదేశం రానున్నాడు. శుక్రవారం ఆసియా ఫుట్‌బాల్ సంఘం లీగ్ డ్రాలను ప్రకటించింది.మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లోని ఏఎఫ్‌సీ హౌస్‌లో ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2025-26 సీజన్ డ్రా తీశారు. రొనాల్డో సారథ్యం వహిస్తున్న అల్ నస్రీ క్లబ్ గ్రూప్ డీలో ఉంది. అదే గ్రూప్‌లో ఇండియన్ సూపర్ లీగ్ కు చెందిన ఎఫ్‌సీ గోవా జట్టు కూడా ఉండడంతో ఈ వెటన్ ప్లేయర్ రాక అనివార్యం కానుంది.గ్రూప్ డీలో ఎఫ్‌సీ గోవా, అల్ జవ్రా ఎఫ్‌సీ (ఇరాక్), ఎఫ్‌సీ ఇస్తిక్లోల్(తజకిస్థాన్) జట్లు ఉన్నాయి. రొనాల్డో కెప్టెన్సీలో అద్భుత విజయాలు సాధిస్తున్న అల్ నస్రీ క్లబ్ సౌదీ ప్రో లీగ్‌లో మూడో స్థానంతో ఈ లీగ్‌కు అర్హత సాధించింది. ఐఎస్ఎల్ 2024/25 లీగ్ సీజన్‌లో గోవా టీమ్ రెండో స్థానంలో నిలిచింది. మే నెలలో సూపర్ కప్‌లో విజేతగా నిలిచి ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది గోవా. అదే జోష్‌తో ఒమన్‌కు చెందిన అల్ సీబ్ జట్టును ఓడించి ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్‌లో ఆడే అవకాశం దక్కించుకుంది.




## ఓటీటీలోకి విజయ్ సేతుపతి 'సార్ మేడమ్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'తలైవన్ తలైవి' . తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో డబ్ చేశారు మేకర్స్. ఈ చిత్రం తమిళంలో జూలై 25న విడుదల కాగా.. తెలుగులో ఆగష్టు 01న ప్రేక్షకుల ముందుకు వచ్చి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే తాజాగా ఈ సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ని పంచుకుంది చిత్రయూనిట్. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా ఆగష్టు 22 నుంచి తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహించగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు.విజయ్ సేతుపతి, నిత్య మీనన్ ఇందులో భార్యభర్తలుగా నటించారు. పెళ్లి అయిన మొదట్లో ఎంతో అన్యోన్యంగా ఉన్న ఈ జంట ఆ తర్వాత ప్రతిదానికి చిరాకు, గొడవలు పడడం. ఈ వివాదాలు వారి వైవాహిక జీవితాన్ని వారి బిజినెస్‌ని ఎలా ప్రమాదంలో పడేస్తాయి అనేది ఈ సినిమా కథ.

## ఆ హీరోయిన్‌ని దారుణంగా విమర్శించిన మృణాల్..

### కౌంటర్ ఇచ్చిన బిపాసా

తెలుగు ప్రేక్షకుల మదిలో సీతా మహాలక్ష్మిగా నిలిచిన మృణాల్ ఠాకూర్, ఇటీవల సినిమాల కంటే ఎక్కువగా వ్యక్తిగత విషయాలతో హాట్ టాపిక్ అవుతున్నారు.అక్కినేని సుమంత్‌తో పెళ్లి అంటూ వచ్చిన గాసిప్స్‌కి, ధనుష్‌తో డేటింగ్ అంటూ బాలీవుడ్‌లో చక్కర్లు కొట్టిన వార్తలకు క్లారిటీ వచ్చినట్లు కనిపించినా తాజాగా ఆమె పాత వీడియో ఒకటి వెలుగులోకి వచ్చి మళ్లీ చర్చనీయాంశంగా మారింది. "బిపాసా కంటే నేనే అందంగా ఉంటాను" అంటూ చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. మృణాల్ టీవీ సీరియల్స్‌లో నటిస్తూ కెరీర్ ప్రారంభించిన కాలంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై కాస్త ఘాటు వ్యాఖ్యలు చేసింది.ఎవరైనా కండలు తిరిగిన అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటే బిపాసాను చేసుకోండి! నేను బిపాసా కంటే బెటర్‌గా ఉంటాను. ఆడవాళ్లు తనలా నాజుగ్గా ఉండాలని.. బిపాషా మాదిరి కండలు తిరిగిన వారిలా ఉండకూడదని.. ఆమెను చూస్తే మగవారిలా అనిపిస్తుందని మృణాల్ కామెంట్ చేసింది. ఇప్పుడు ఈ కామెంట్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇది చాలా పాతదే అయినా ఇప్పుడు తెరపైకి వచ్చింది.ఈ వీడియో వైరల్ అవుతున్న నేపథ్యంలో బిపాసా బసు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ మోటివేషనల్ కోట్ షేర్ చేశారు. బలమైన స్త్రీలు ఒకరికొకరు మద్దతుగా నిలబడాలి.మహిళలు బలంగా కనిపించడం తప్పు కాదు.శారీరక, మానసిక బలం కోసం కండలు అవసరం. పాతకాలపు ఆలోచనలు మార్చండి అనే కొటేషన్ పెట్టింది. నెటిజన్ల అభిప్రాయం ప్రకారం, ఇది మృణాల్ వ్యాఖ్యలకు కౌంటర్ లా ఉందని భావిస్తున్నారు. బిపాసా, ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోతో కలిసి ఉన్న వీడియోను కూడా అదే సమయంలో షేర్ చేయడం గమనార్హం. ఇది చూసిన కొంతమంది అభిమానులు.. "తన స్థాయిని చూపించేందుకే ఈ వీడియో పెట్టిందా?" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో ఈ విషయంపై ట్రోల్ నడుస్తున్న క్రమంలో మృణాల్ స్పందించింది. 19 ఏళ్ల వయస్సులో సిల్లీ విషయాల గురించి మాట్లాడాను. అప్పుడు అవి ఎంత బాధిస్తాయో తెలియదు. మెచ్యూరిటీ లేదు.మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నా. ఒకరిని బాధించడం, ఒకరిని ఇబ్బంది పెట్టాలనేది నా ఇంటెన్షన్ కాదు. ఫ్రెండ్స్‌తో చిట్ చాట్ విషయంలో కాస్త హద్దులు దాటి ఇలా జరిగింది. క్షమించండి అని మృణాల్ పేర్కొంది.





## బ్లాక్ డ్రెస్సులో కుర్రకారుని పిచ్చెక్కిస్తున్న దిశా పటానీ

తన హాట్ గ్లామర్‌తో కుర్రకారును ఎప్పటికప్పుడు ఆకర్షిస్తూనే ఉండే హీరోయిన్‌లలో దిశా పటానీ ఒకరు. తన మూవీకి సంబంధించిన అప్‌డేట్‌లతో పాటు తన ఫొటోషూట్‌లను అభిమానులతో సోషల్ మీడియాలో అప్పుడప్పుడు పంచుకుంటుంది ఈ అమ్మడు. ఇవి చూసి ఫ్యాన్స్ పిచ్చిక్కిపోవడమే కాకుండా.. వైరల్ చేస్తుంటారు. ఇదిలావుంటే తాజాగా ఈ అమ్మడు బ్లాక్ డ్రెస్‌లో తాజాగా ఫొటోలను పంచుకుంది. ఈ డ్రెస్‌లో తన గ్లామరస్ పోజులతో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతోంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలను మీరు కూడా చూసేయండి.




## హారర్ థ్రిల్లర్‌తో వస్తున్న బెల్లంకొండ.. 'కిష్కిందపురి' టీజర్ రిలీజ్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ , అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'కిష్కిందపురి'. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు కౌశిక్ పెగళ్ళపాటి దర్శకత్వం వహిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇటీవలే ఉండిపోవే నాతోనే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయగా.. ఆకట్టుకుంటుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. సువర్ణమాయ రేడియో స్టేషన్.. ఆకాశవాణి తలుపులు తెరవబడ్డాయి డైలాగ్స్‌తో ఆకట్టుకున్న ఈ సినిమా టీజర్ హారర్ థ్రిల్లర్‌తో రాబోతున్నట్లు అర్థమవుతుంది.

## ప్రశ్నిస్తే పొగరంటారు..

'గతంతో పోలిస్తే నేను చాలా మారాను. నా ఆలోచనా విధానంలో చాలా మార్పు వచ్చింది.' అన్నారు మలయాళ మందారం అనుపమ పరమేశ్వరన్. తనలో ఈ మార్పుకు గల కారణాలను కూడా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారామె. 'పైకి కనిపించేంత అందంగా కథానాయికల జీవితం ఉండదు. ఇక్కడ అడుగడుగునా అవమానాలే.వాటన్నింటినీ భరించి నిలబడితేనే కొన్నాళ్లపాటు హీరోయిన్లుగా కెరీర్ సాగించగలం. ఉన్నది ఉన్నట్టు లొకేషన్లో మాట్లాడితే 'పొగరు' అంటారు. చెప్పిన టైమ్‌కి లొకేషన్‌కి వస్తే రెండుమూడు గంటలు ఖాళీగా కూర్చోబెడతారు. టైమ్‌కి షూటింగ్ ఎందుకు ప్రారంభించలేదని అడిగితే.. 'యాటిట్యూడ్' అంటారు. సహ నటులు ఆలస్యంగా వస్తారని తెలిసినా, మనల్ని మాత్రం టైమ్‌కి రమ్మంటారు. ఇదో శాడిజం. ఎవరికోసమే మన టైమ్ వేస్ట్ చేసుకోవడం, సంబంధం లేనివారి కోసం ఎదురు చూడటం నిజంగా నరకం. ఈ విషయంలో చాలాసార్లు బరస్టయి అవమానాలు ఎదుర్కొన్నాను. ఇప్పుడైతే పట్టించుకోవడం మానేశాను. ఇండస్ట్రీలోనే కాదు, బయట కూడా మహిళల విషయంలో ఇదే తంతు.' అంటూ అసహనం వ్యక్తం చేశారు అనుపమ పరమేశ్వరన్.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492